**GHP13-1-TE**

# నీవు యేసుకు శిష్యు డవా?   - ప్రోగ్రాం - 1

**అనౌన్సర్a:...**ఈ రోజు జాన్ యాంకర్ బర్గ్ కార్యక్రమంలో – తనను  నమ్మినవారు ఎలా జీవించాలని  యేసు ఆశిస్తున్నాడు?

**డా. డేవిడ్ ప్లాట్:...**మనలో ప్రతి ఒక్కరు యేసు చేసిన విధంగానే చేయాలి.  కొదిమందిని తీసుకుని, వారు కూడా యేసు క్రీస్తులా ఇతరులను ఎలా మార్చగలరో  వారికి నేర్పించాలి.

**డా. రాబిస్ గల్లాటి:...**జాన్, ఎందుకు శిష్యరికంపై నాకింత ఆసక్తి కలిగిందంటే , నేను శిష్యరికం ద్వారానే సేవలోకి వచ్చాను.  మాదక ద్రవ్యాల అలవాటును మానుకున్న ఆరు నెలల తరువాత నేను డేవిడ్ ను కలుసుకున్నాను.

**బిల్ హల్:...**డెబై  దశకంలో ఉన్న Frank, రిచ్చర్డ్ ఇద్దరు నన్ను కలిసేందుకు వచ్చారు, మా చర్చిని మార్చాలను కుంటున్నారు. తరువాత Dick, నాకు Alzheimer's వ్యాది మొదలైనందున జ్ఞాపకశక్తి తగ్గిపోతున్నదని  చెప్పాడు. ఐతే మరో వ్యక్తి Frank, clipboard లో అన్ని సంగతులను వ్రాసు కుంటున్నాడు, నాతో పని చేసిన ఈ ఏడెనిమిది మందితో ఇప్పుడు వంద మంది ఉన్నారు.

**అనౌన్సర్a:...**యేసు కు శిష్యునిగా ఉండటమంటే ఏమిటనే  ప్రశ్నకు జవాబు నిచ్చేముగ్గురు అతిధులు - Dr. David Platt, మునుపొక చర్చికి పాస్టర్ గా పనిచేయశారు. అమెరికాలోని చాలా పెద్ద చర్చిలో చిన్న వయసులోనే పాస్టర్ అయ్యారు. అంతర్జాతియమిషన్ బోర్డు దక్షిణ బాప్టిస్ట్ కన్విన్షన్ లో ప్రస్తుతం అధ్యక్షకునిగా ఉన్నాడు. *Radical: Taking Back Your Faith from the American Dream* తో కలిసి ఏడు పుస్తకాలను రచించాడు. రెండవ వ్యక్తి Dr. Robby Gallaty  drugs  అలవాటు లోంచి విడుదల పొంది,

seminary లో చదివి, *Growing Up* and *Firmly Planted* తో కలిసి శిష్యరికం గురించి ఏడు పుస్తకాలను రచించాడు. Tennessee లో రెండవ అతి పెద్ద చర్చి Long Hollow Baptist చర్చిలో పాస్టర్ గా ఉన్నాడు. మూడవ వ్యక్తి Bill Hull, pastor, teacher, *Disciple-Making Pastor* చర్చితో కలిపి 20 గ్రంధాల రచయత.

New Orleans సెమినరలో ప్రొఫెసర్ ఉద్యోగం నుండి, అమెరికాలోని మెగా చర్చకి చిన్న వయసులోనే ఎలా పాస్టర్ గా వెళ్ళ గలిగారని అడిగాను, వినండి .

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:...**David! మితో ప్రారంబించుకుందాం, మొదట్లో మీరు సెమినరి ప్రోఫిసర్, 150 మంది ఉన్న సంఘం, ఉన్నట్లుండి ఒక మెగా చర్చి మిమ్మల్ని పాస్టర్ గా ఆహ్వానిచింది, మీరు ఆలోచించుకొని ఆహ్వానాన్ని అంగీకరించారు వస్తునారు. వెళ్లిన తర్వాత దేవుడు మి జీవితాన్నే మార్చాడు. ఆసమయంలో మీ మనసులోని ఆలోచనల్ని చెప్పండి

**ప్లాట్:...**చుడండి, నిజం చెప్తున్నా, నాకు విశ్రాంతి కలిగింది, అప్పుడు, ఇప్పుడు కూడా. ఐతే దేవుడు అద్బుతం జరిగించాడు. మీరన్నట్లు మునుపు నేను professor గా పని చేస్తుండేవాడిని. అప్పటికి నేనింక ఆ చర్చలో పాస్టర్ పనికి చేరలేదు. New Orleans పట్టణంలో శిష్యులను తయారు చేసేందుకు ప్రయత్నిస్తుండేవాడిని. అపుడే నేను Robby ని కలిశాను. Bill Hull వ్రాసిన, *Disciple-Making* పాస్టర్ ను చదివాను. మీరు ఆ పుస్తకం పేరు చెప్పగానే, New Orleans లో దాన్ని చదివిన సంగతి గుర్తోచింది. దాని పేజిలన్ని అరిగిపోయాయి. అప్పుడు శిష్యులను ఎలా చెయ్యాలని ప్రభువు నాలో పునాదుల్ని వేశాడు.ఆగురివైపుగా నన్ను నడిపించడం ప్రారంబించాడు.

ఉన్నట్లుండి నా చర్చి కంటే చాలా పెద్ద దైన ఈ చర్చి నన్ను పాస్టర్ గా రమ్మని పిలిచినది. వీరికి పిచ్చెక్కిందనుకున్నాను. అక్కడికి పాస్టర్ గా వెళ్ళాలంటే నాక్కూడా పిచ్చిపట్టాలి. ఐతే, ప్రభువు చివరికి

నన్నక్కడికి  పంపించాడు. అక్కడికి వెళ్లిన తర్వాత,నేనేదో కలలో నడుస్తూ పాస్టర్ గా పని చేస్తున్నట్లు అనిపించేది. అనగా అందరు ప్రజలున్న సంఘాన్ని నడిపించడం గొప్ప అద్భుతం ఐతే, నా బోధల్లో ఏదోలోపమున్నదని అనిపిస్తుండేది. బైబిల్లో యేసు చేసిన పరిచర్య నాకెంతో నచ్చింది. ఆయన బోధన అనేకులు వింటున్నపుడు, ఏదైనా విపరీతముగా మాట్లాడేవాడు, ప్రజలు లేచి వెళ్లి పోయేవారు. పేతురు మరణానికి ముందు 120 మంది అతడి ముందు కూర్చుని వింటున్నారు. ఈ కాలపు గొప్ప బోధకులతో పోలిస్తే అతడు వైఫల్యం పొందాడనే చెప్పాలి. కేవలం  120 మందేనా ? ఇతడు గొప్ప బోధకుడని, ప్రపంచ చరిత్ర మెత్తంలో గొప్ప మత బోధకుడని క్రైస్తవేత్తర పండితులు కూడా చెప్పారు.చివరిల్లో అతడి మాటల్ని 120 మందే వింటున్నారా? యేసు ఒక మెగా చర్చికి పాస్టర్ కూడా. ఇది నిజంగా చాలా చిన్న సంఘం. ఐతే అయన చేసిన పరిచర్య ఎంతో అద్భుతమైనది.

**ఆంకర్ బర్గ్:...**మీరు మి సంఘస్తులకేమని బోధించారు? ఏంజరిగినది?

**ఫ్లాట్:...**చాలా మంది ప్రజల్ని ఈ సంఘంలో చేర్చుడు మాత్రమే పరిచర్యలో ముఖ్యమైన అంశం కాదన్నాను. మేను చేసినట్లే మన మందరం చెయ్యాలన్నాను. కొద్ది మందిని తీసుకొని, ప్రజలను ఎలా మార్చాలో తెలిపేందుకు క్రీస్తును ఎలా అనుసరించాలో నేర్పించాలన్నాను. ఈ విధంగానే మనం ప్రపంచాన్ని మార్చగలం. యేసు పన్నెండుగురు        శిష్యులకు నేర్పించినట్లుగా, నేటి మన సంఘ ఆచారాలు ప్రకారం ఈ పనిని ఎలా చెయ్యా లో నేర్చు కోవాలి. జనసమూహాలపై ఆధారపడటం కాదు.పరిశుద్ధాత్మ శక్తితో నిండిన సాధారణ ప్రజలపై ఆధారపడి వారు సువార్తను ఇతరులకు బోధించేలా చూడాలి.

**ఆంకర్ బర్గ్:...**దాన్ని తరువాత చర్చిద్దాం.  Robby, ఇతడు ఆ చిన్న చర్చికి పాస్టరుగా ఉన్నపుడు మీరు ఇతడి దగ్గరకు వెళ్లి నిల్చుని ఒక ప్రశ్న అడిగి భయపెట్టారు. మి డ్రైవర్ licence ను నేను తెరపైన చూపిస్తున్నాను. ఇది జరిగి పదేలయ్యిందా.

**గల్లాటి:...**పదకొండేల్లు

**ఆంకర్ బర్గ్:...**పదకొండేల్లు ఇతని చూడండి.  290 pounds. 130 కిలోలు.  Brazilian పోరాటాల్ని నేర్చుకుని ఒక bar లో bouncer గా ఉన్నాడు మీరు అక్కడ పాస్టర్, మిమ్మల్నే అడుగుతున్నాను Robby మి ప్రక్కకు వచ్చినప్పుడు మీకేమనిపించింది.

**ప్లాట్:...**ఈ మహా కాయుడు ఏంచెప్పినా చేస్తే మంచిదనిపించింది. భారీశరీరం. ఊ . . నిజమే, కొంచం భయం తోనే అతడితో మాట్లాడినపుడు తన కధను నాకు చెప్పాడు.

**ఆంకర్ బర్గ్:...**మత్తయి 28 :19 , 20 , 21 , ఆ వచనాలేమిటి? తర్వాత మిమ్మల్నొక ప్రశ్న అడగాలి.

**గల్లాటి:...**ఊ . . 18 వ వచనం, నాకు సర్వదికారం ఇవ్వబడినది.మీరు వెళ్లి అందరిని శిష్యులనుగా చేయుడి. తండ్రి, కుమార పరిశుద్దత్మల నామంలో బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఆజ్ఞాపించిన సంగతులన్నిటిని ఆచరించాలని బోధించుడి. ఆ తర్వాత యేసు, నేను యుగసమాప్తి వరకు మితో ఉంటాననే ప్రోత్సాహంతో ముగించాడు. కనుక శిష్యరికం పైన ఎందుకింత ఆసక్తి కలిగిందంటే,నేను శిష్యరికంలో నుండే వచ్చాను. నేను Drugs వాడే అలవాటును మానేసిన ఆరు నెల్ల తర్వాత David ను కలుసుకున్నాను. గతంలో జరిగిన ఆక్సిడెంట్ తర్వాత మూడేళ్లు మద్యానికి, డ్రగ్స్ కు బానిసంయ్యాను,పద్దెనిమిది చక్రాల లారీ నా కార్ ను తాక గానే, కారు వేగంగా  guard rail ను డీ కొన్నది. డాక్టర్స్ పాణాల్ని కాపాడి OxyContin, valium, లాంటి మత్తు మందుల్ని వాడ మన్నారు. ఇరవై రెండేళ్ళ వయసులో,విపరీతమైన నొప్పితో ప్రతి ఆరు గంటలకు ఆ మందుల్ని తీసుకున్నాను.

మూడు నెలలో, ఆ డ్రగ్స్ కు నా శరీరం అలవాటుపడింది. వీధుల్లో డ్రగ్స్ అమ్మడం కూడ మెదలుపెట్టాను. ఈ వ్యాపారం ప్రారంభదశలో నాకు మంచి లాభాలొస్తుండేవి. ఎక్కువ డబ్బు సంపాదిస్తూ కోరినట్లుగా

జీవించాను.తర్వాత రెండు వేల సంవత్సరములో డ్రగ్స్ తో మెదటి స్నేహితుడు పోయాడు. తర్వాత మూడేళ్ళ లో ఎనమండుగురు పోయారు, ఆరుగురు జైలుకెళ్లారు.

అప్పుడు నేను ఏడేళ్ళ క్రితం కాలేజిలో విన్న సువార్తను గుర్తు చేసుకొని క్రీస్తుకు నాజీ సమర్పించుకున్నాను. నవంబర్ 12, 2002 న, ప్రభువునంగీకరించి పౌలులా, రక్షణ లోకివచ్చాను. ఆ కాలంలో Roman catholic గా ఉన్న మా నాన్న వద్దకు వెళ్లి, "డాడి దేవుడు నన్ను పరిచర్యకు పిలిచాడు. బోధించమన్నాడన్నాను. ఐతే, దేవుడు నా జీవితంలో ఏం చేస్తున్నడో నాకు తెలియదు.

తర్వాత ఎనిమిది నెలలు గమ్యం లేకుండా తిరిగాను బైబులు ఎలా చదవాలో తెలియదు. ఎలా ప్రార్ధించాలో తెలియదు. నాకు "Our father "తెలుసు "Hail Mary." వల్లించే ప్రార్ధనలు తెలుసు.ఎలా ప్రార్ధించాలో తెలియదు. లేఖనల్ని కంటోపాటం చెయ్యాలని తెలియదు. అలా ఎనిమిది నెలలు తిరిగాను. రెండు నెలలుగా ఆదివారం ఉదయం చర్చలో, " దేవా! నా వద్దకు ఎవర్నైనా పంపించమని ప్రార్ధన చేస్తున్నాను. అప్పుడు David నా వద్దకు వచ్చి, Hey , చూడు మనం వారానికి ఒకసారి కలుసుకుందాం లేఖనాల్ని కంటోపాటం చేద్దాం.ప్రార్ధన చేద్దా మన్నాడు. అలాగే చేద్దమన్నాను. దాన్ని గురించి ప్రార్ధించమన్నాడు. పలుమార్లు ప్రార్ధించాను. ఎప్పుడు మెదలెడదామన్నాను.

David నన్నొక ప్రణాళికలో చేర్చేలా గున్నాడు. నాతో ఏమి చెప్పలేదు.ఐతే నేను దేవునికి దూరంగా ఉన్నాననే సంగతి మీరు గుర్తించుకోవాలి. ఇతడికి సువార్త పైన ఆసక్తి లేదు ఇతడు ప్రభువు వద్దకు రాడని మీరు మనస్సుల్లో తలంచవచ్చు. దేవుడు నా జీవితంలో అద్భుతం చేశాడు. దేవుడు కృపకు నా జీవితమే సాక్షమని చెపుతున్నాను.

**ఆంకర్ బర్గ్:...**ఊ : ఇది బాగుంది. Robby , ఎందుకంటే ఈ ప్రోగ్రాంను చూస్తున్న చాలా మందకి జీవితంలో ఇలాంటి సమస్యలే ఉంటాయి. యేసు నా జీవితన్నెలా మారుస్తాడని మీరుడగవచ్చు. ఎలా మారుస్తాడని లోతుగా చర్చించబోతున్నం. విదేశాల్లో ఉన్నవారు కూడ ఇలాంటి సమస్యల్లో బాధపడుతుండవచ్చు . దీన్ని

చూస్తున్న కొందరు క్రైస్తవులు సహాయం లేని స్థితిలో ఉండవచ్చు. యేసు బోధ మీజీవితాన్ని ఎలా మార్చింది? సువార్త ఎలామార్చింది?

**గల్లాటి:...**ఊ :పవిత్రుడైన దేవుని ఎదుట మెదటిసారి నిల్చున్నపుడు, నేను ఘోర పాపిననీ, జీవితాన్ని వెంటనే పూర్తిగా మార్చు కోవాలని గ్రహించాను. చాలా ఏళ్ళ పాటు ప్రపంచంలో ఉన్న అన్నిరకాల పాపాల్ని చేశాను. పరిశుద్ధాత్మ గద్దించెదాక, ఆ పాపాల్ని గురించి పట్టించు కోలేదు గాని తర్వాత రక్షణ అవసరమని గ్రహించాను. క్రీస్తును గురించి విన్నాను. క్రీస్తు అనగా బాల్యంలో వినిన క్రిస్మస్ తాత లాంటి వాడనుకునేవాడిని. క్రీస్తు నిజమో కాదో అనేది నాకు తెలియదు నవంబరు 12 న నాపట్ల నిజమయ్యాడు. ఆయన నాకు అవసరమని గ్రహించాను. ఇది చర్చలో సభ్యునిగా చేరడం లాంటి తేలిక పనికాదు. నేను మనసు మారి నూతన పరచబడాలి, యేసు సిలువపై మరణించి మృతులలో లేచాడని, నా పాపాలకు పరిహారం చెల్లించాడని తెలుసుకున్నాను.జీవితాన్ని యేసుకు సమర్పించాను. అప్పటునుండి నా జీవితం అద్భుతంగా మారిపోయిది.

**ఆంకర్ బర్గ్:...**ఊ : Bill, మీరు ఈ ఇద్దర్ని మా పుస్తకంతో లేక మీ 20 పుస్తకాలతో ఎంతగానో ప్రభావితం చేశారు. మీరు పెద్ద సెమినరిలో ప్రొఫెసరుగా పనిచేశారు. ఇరవై ఏళ్లు ఒక చర్చికి పాస్టరుగా ఉన్నారు. మీరు మాట్లడు తున్న ప్రకారం క్రైస్తవ్యంలో ఒక శాఖను నడిపించారు. క్రీస్తు ఆజ్ఞ ప్రకారం అందరిన్నిశిష్యులను చెయ్యాలనేదే ఆ సిద్ధాంతం. ఇపుడు, క్రైస్తవ మత శాఖలో ఒక దానిని నడుపుతున్నారు. మీ ప్రసంగాల్ని వింటున్న పాస్టర్లతో మీరు ఎదుర్కొటున్న సవాళ్లను గురించి చెప్పండి.

**హల్:...**చూడండి వీరు మాటలు చెప్పారు గాన్ని ఆచరించక పోవడమే పెద్ద సమస్యగా ఉన్నది. శిష్యులను చేయడం చాలా ముఖ్యమని వారందరూ అంగీకరించారు. ఇప్పుడు ఇతర శాఖల్లో గొప్పనాయకులయ్యారు. గాని ఈ పనిని మాత్రం చేయడం లేదు." నేనెన్నడు శిష్యరికం చేయలేదని వారు చెపుతున్నారు." లేదు,

మీరు చేశారు. ఏదో కొంతైనా చేసి ఉంటారు. క్రీస్తు నేర్పించినట్లు కాక సంఘంలో చేసి ఉంటారంటాను. దాని ఫలితంగా వారిని నా జీవితంలోకి ఆహ్వానించి, నిజంగా క్రీస్తు అనుచరులంగా ఉండట మంటే ఇదే. యేసు క్రీస్తువలె జీవితాన్ని గడపడమంటే ఇదే. ఈ సంగతి మేము ప్రజలందరికి వివరించి చెప్పాల్సి ఉన్నది.వారితో సంబంధాల్ని పెంచుకుని అడ్డుగోడల్ని పడగొట్టాలి. వారు నా ప్రక్కన ఉన్నపుడు క్షేమంగా ఉన్నట్లు తలుస్తూ నేను చెప్పిన పనుల్ని చేయగలగాలి.

**ఆంకర్ బర్గ్:...**మంచిది . ఇది మంచి అంశం ప్రజలారా!వీరు చెప్తున్న సంగతి అందరికి వర్తిస్తుందని మీరు గ్రహించాలి.మీలో కొందరు," ఇదంతా నాకు పనికిరాదు . నేను సెమినరి ప్రొఫెసరును కాను." నాకు బైబిలు సంగతి తెలియదు.అని చెపుతున్నారు. రాబీ , ఇప్పుడు మీ వద్దకు వస్తున్నాను. మీ కొత్తపుస్తకంలో రాసిన సంగతి నిప్పుడు తెరపై చుపిస్తున్నాం. ఎవరి వద్దకో వెల్లతున్న సువార్త మీ రక్షణ ఒక అంతంలా కాక, ప్రారంభంలా ఉండాలని దేవుడు ఆశించాడు. జీవితాల్ని మార్చే తన సువార్త మీ ద్వారా ఇతరులకు ప్రవహించే వాహికలా మీరుండాలని మిమ్మల్ని రక్షించాడు. ఈ సంగతుల్ని మీ పుస్తకంలో రాశారు. దీన్ని వివరించండి.

**గల్లాటి:...**అవును, జాన్, నేను కొత్తనిబందనలో యేసు క్రీస్తు ప్రారంభంలో శిష్యులను పిలిచినపుడు తనవలనే వారుండాలని బోధించడాన్ని చూస్తున్నాను. కనుక చర్చికి రావడంతో పని ముగుస్తుందని చాలా మంది తలుస్తున్నారు.యేసు చర్చకి వచ్చి కూర్చో మనలేదు గాని వెళ్లి పరిచర్య చేయమని చెప్పాడు. ఈ అంశం మార్కు 1: 17 లో ఉంది. యేసు గలిలయ సముద్రతీరాన నడిచి వెళ్తున్నాడు. అక్కడ జాలరులను చూచి, నాతో రండి, మిమ్మల్ని మనుషుల్ని పట్టే జాలరుల్ని చేస్తానన్నాడు. ఈ పిలుపులో ముప్పేటల పధకం ఒకటి కనిపిస్తున్నది. శిష్యునిగా ఉండటమంటే ఏమిటో తెలిపే సందేశం నావెంబడిరండీ అనే పిలుపు ప్రకారం శిష్యులు యేసును అనుసరించాలి. మనం ఒక సంఘాన్నో, ఒక వ్యవస్థనో, మతాన్నో లేక శాఖనో అనుసరించడం కాదు. క్రీస్తును అనుసరించాలి. రెండవదిగా, శిష్యుడు యేసు వలననే రూపొందుతుంటాడు. నా వేంబడిరండి అని చెపుతున్నాడు. సువార్త ద్వారా యేసు మన జీవితాలను మార్చి మనం ఇతరులకు

పరిచర్య చేసేలా చేస్తుంటాడు. ఆ తర్వాత చివరి అంశం శిష్యుడు ఇతరులపై ధృష్టిని ఎలానిలపాలనే అంశాన్ని తరచుగా వింటుంటాంగాని దీన్ని ఎక్కువగా పట్టించుకోము. కనుక క్రైస్తవ జీవితంమంటే  కేవలం మనలను గురించి పరలోకం వెళ్ళడం గురించి కాదు. పలువురు క్రైస్తవులనుకుంటున్నట్లు ఆత్మలో జీవించడం మాత్రమేకాదు అది క్రైస్తవ జీవితానికి అంతంకాదు, లక్ష్యం కాదు,ఇది దానిలో ఒక చిన్న భాగమే,కనుక దేవునికి స్తోత్రం!

**ఆంకర్ బర్గ్:...**అవును !

**గల్లాటి:...**దేవుడు మనలను పిలుస్తాడు, అప్పుడు మనం ఇతరుల పైన దృష్టిని కేంద్రీకరించాలి. కనుక నాకైతే, పరిపూర్ణత లేని శిష్యరికం నిజమైన శిష్యరికం కాదనిపిస్తుంది.

**ఆంకర్ బర్గ్:...**అవును David, చూడండి,నేను మి పుస్తకాన్ని చదువుతున్నపుడు, మనం యేసు విశ్వసిస్తే మనల్ని మనుషుల్ని పట్టే జాలరులనుగా చేస్తాడని తెలుసుకున్నాను. నాకు క్రైస్తవ సిద్దాంతంలో అనేక డిగ్రీలున్నందున ముప్పై మూడేళ్ళుగా ఈ ప్రోగ్రాంను నడిపే సామర్ధ్యం కలిగిందని నేనను  కోవడం లేదు. నేను హై స్కూల్లో ఉన్నపుడే క్రీస్తుచే రక్షింబడ్డాను. నీవు వెళ్లి శిష్యుల్ని చేయాలని యేసు కోరుతున్నాడు. నీ విశ్వాసాన్ని ప్రజలతో పంచుకోవాలని  అప్పుడే ఒకరు చెప్పారు.

యేసు,అలాగే చేస్తానన్నాను. అలా నా సేవ మెదలైంది. OK యేసును విశ్వసించి సువార్తను ప్రకటించాలని నిర్ణంచుకున్న తర్వాత ఇంత దూరం రాగలిగాను. మీ అనుభవం చెప్పండి.

**ప్లాట్:...**నా కధ కుడా అలాంటిదే. నేను పరిచర్యను ప్రారంభించినప్పటి నుంచి, శిష్యునిగా ఉండటమంటే శిష్యుల్ని తయారు చెయ్యడమని అందరూ చెప్తూండే వారు. ఈ రెండింటిని వేరు చెయ్యలేము. మనలో ఏ ఒక్కరితోను సువార్త ఆగిపోకూడదు. మనందరి ద్వారా పరిచర్య విస్తరించాలి. ఈ పని Robby జీవితంలో జరగడం నేను కళ్ళారా చూశాను. నేను ఈయనను కలిసినప్పుడు క్రీస్తును నమ్మి సువార్తను

ప్రకటిస్తున్నాడు. ఇతడు నేర్చుకోవలసినది ఎంతో ఉన్నది.ఐనా సువార్తను ప్రకటిస్తున్నాడు. దీన్ని బలంగా చెప్పానుకదా? అతడెంతో నేర్చుకోవాలి. ఐతే దేవుడు తన వద్దకు పంపిన వ్యక్తులకు తనకు తెలిసిన సువార్తను వెంటనే చెప్తున్నాడు.

ప్రపంచవ్యాప్తంగా నేను వెళ్ళిన స్థలాలను గుర్తుచేసుకుంటున్నాను. కొన్ని ప్రాంతాల్లో సువార్తను ప్రకటిస్తున్న వ్యక్తులు,ఈనాడు కూడా  అనేక బాధలకు,హింసలకు గురికావడం నిజంగానే జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఉన్న స్నేహితుడు ఒకరున్నారు. యేసు క్రీస్తును సొంతరక్షకునిగా  అంగీకరించిన వెంటనే కొందరు చేసేమెదటి పని శిష్యరికంలో వీరు వేసే మొదటి అడుగు ఇదే పరిచయస్తుల పేర్లన్నిటిని వ్రాయమని నా స్నేహితుడిని అడిగి ; సువార్త సేవలో తమను చంపే అవకాశం తక్కువగా ఉన్న పది పేర్ల చుట్టూ వృత్తం గీయమని చెపుతారు. ఆ పది మందితో సువార్త సేవ ప్రారంభిస్తారు. ఇది అంత మంచి పని కాదు. సేవను ప్రారంభించక ముందు దీనిలో కొంత పరిణతి కలిగేటంతవరకు వేచి ఉండండి. లేదు ఇది వరద లాంటిది. మీకు క్రీస్తుతో  సంబంధం ఏర్పండింది, దీన్ని ఇతరులకు తెలపాలి. కనుక, నేను pastor గా ఉన్న చర్చలోని ప్రజలతో చెపుతుంటాను. మీ అందరి వద్ద సువార్త ఉన్నది. ఆత్మీయ జీవితంలో పైస్థాయికి చేరే దాకా ఆగవలసిన పనిలేదు. క్రీస్తును గురించి తెలియని వ్యక్తులని ప్రస్తుతం దేవుడు మీకు దగ్గరలోనే నిలిపి ఉంచాడు. కనుక ఆలస్యం చేయకుండా వెంటనే సువార్తను వారికి బోధించండంటాను.

**ఆంకర్ బర్గ్:...**బిల్ల్ , నా క్రైస్తవ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోడానికి నాకు బైబిలును గురించి అంతగా తెలియదు.చెప్పాలంటేనే భయం అనేవారి సంగతేమిటి?మీరు వారికిచ్చేసలహా ఏమిటి?

**హాల్:...**నాకు Dennis అనే స్నేహితుడున్నాడు. అతడు కోర్ట్ లో Judge గా ఉన్నాడు.క్రీస్తును అంగీకరించిన తరువాత,కోర్ట్ లోనికి వెళ్ళగానే Judge  కుర్చీలో కూర్చోడనికి ముందు ఒక చిన్న ప్రార్ధన చేశాడు. దేవా! నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నేవు కూడా ప్రేమిస్తున్నావని నాకు తెలుసు. ఐతే కోర్టు వ్యవహారాల్లో తలదూర్చ వద్దని ప్రార్ధించాడు. తనకు చట్టం తెలుసుననుకున్నాడు. జడ్జి గా  ఏంచెయ్యాలో తెలుసునన్నాడు.

ఐతే దానికంటే ఇంకొంచం ఉత్తమమైనది కావాలని గ్రహించాడు. ప్రజలనందరిని శిష్యులుగా చెయ్యాలనే బైబిలు వచనాన్ని అతడు విన్నాడు. తానే  శిష్యుడయ్యాడు. భార్యతో కలిసి శిష్యరికాన్ని గురించిన పుస్తకాన్ని చదవడం ప్రారంభించాడు. ప్రతి మంగళవారం రాత్రి దాన్ని చదువుతూ దాన్నిగురించి చర్చిస్తుండేవారు. తర్వాత ఐదుగురు స్నేహితుల్ని కూడికలకు ఆహ్వానించారు.  ఆ ఐదుగురు కలిసి శిష్యరికాన్ని గురించి చర్చలు సాగిస్తుండేవారు. ఒక ప్రణాళిక ప్రకారం చర్చలు సాగేవి. జడ్జి గా పని చేస్తూనే వ్యాదినివారణకు chemotherapy చేయించు కుంటుండేవాడు. తర్వాత మూడు సంవత్సరాలలో అతడు చేస్తున్న ఈ పనిలో 175 మంది చేరారు.నేనతన్ని Texas లో కలిశాను.  ఎంతో ప్రేమతో పనిచేస్తున్న ఇలాంటి బృందాన్ని చాలా కాలం క్రితం కలిశాను.నేను శిష్యులను తయారు చెయ్యకుండా ఉండలేనని ఒక్క వ్యక్తి చెప్పడం వల్లనే ఇదంతా సాధ్యమైంది.

**ఆంకర్ బర్గ్:...**Robby, మీకు తర్ఫీదు నిచ్చిన మా స్నేహితుడు, దేవుడు మామూలు వ్యక్తులకు పరిశుద్ధాత్మనిచ్చి అసాధారణ క్రియల్ని చేయిస్తుంటాడని ఇప్పుడు చెప్పాడు. సరే, మామూలు క్రైస్తవులు మనలో అనేకులున్నారు. ఎన్నడు సేమినరీకి వెళ్ళకున్నా దేవుడంటే ప్రేమ వారిలో ఎంతో ప్రేమ ఉన్నదో వారికే తెలియదు. దేవుడు తమనెలా వాడు కున్నడో ఇతరులకు చెపితే వినిన వారు ఆశ్చర్యపోగలరు. ప్రతి క్రైస్తవుడు ఈ పనే చెయ్యాలని  వారినెలా ప్రోత్సహించాలి?

**గల్లాటి:...**ఊ, David చెప్పిన దాన్ని మీకు చెప్తున్నాను. మా మెదటి కలయికలో ఈ సంగతులను చెప్పాడు. "శిష్యులు" అనబడేపదం ఎలావచ్చిందో David నాకు మెదట్లోనే చెప్పాడు. "శిష్యులు" అనే పదం సువార్తల్లో 238 సార్లు వ్రాయబడింది. కొత్తనిబంధలో 269 సార్లున్నది. క్రైస్తవుడనే  పదం మూడు సార్లు వ్రాయబడింది. మూడింట, రెండు సార్లు అమర్యాదకరంగా వాడబడినది Harper's డిక్షనరీ చేపున్నది. కనుక శిష్యుడనగా ముఖ్యంగా నేర్చుకునేవాడు. David "నీవు నీ కోసం నేర్చుకోవడం లేదు.ఇతరులకోసం నేర్చుకుంటున్నావని చెప్పడం నాకు గుర్తున్నది.కనుక సువార్త పరిచర్యను ప్రారంభించాలంటే, మెదటిగా, శిష్యులను చేసేందుకు

ముందు నీవే ఒక శిష్యునిగా మారాలి. కనుక మన ప్రజలను, పాస్టర్లను, నాయకులను కూడా సవాలు చేస్తున్నాను. మీరొక ప్రసంగాన్ని విన్నపుడు, లేక ప్రోగ్రాంను చూసినపుడు పుస్తకం చదివినపుడు నోట్స్ వ్రాసుకోండి. లేకుంటే,నేర్చుకున్న దాన్ని ఇతరులకెలా పంచగలరు? ఎందుకంటే,వినిన ప్రసంగాన్ని కొద్దినిమిషాల్లో మరచిపోతుంటాం. నాకొక సంగతి గుర్తుకువస్తుంది.David తో మాట్లాడుతుండేవాన్ని, కొన్నిసార్లు నేను నోట్ బుక్ ను మరచిపోతుంటాను. కనుక హోటల్ napkins మీదా రాస్తుండేవాడినన్నాడు. చాలా napkins సేకరించాడట.

**ప్లాట్:...**ఊ : అన్నిట్ని రాసుకునేవాడు. అదేదీన్లోని ప్రత్యేకత, వాక్యంలో నేనతనికి నేర్పిస్తున్న సంగతులు అతనితో ఆగిపోవడం లేదు? అతడిలోనుండి విస్తరిస్తున్నాయి.నాకు తెలియని చాలా మందిని నేను అతడి ద్వారా ప్రభావితం చేస్తున్నాను. నేను వారిని మునుపెన్నడు కలుసుకోలేదు. ఎందుకంటే మాకెలాంటి సంబంధం లేదు. ఈ ప్రజలతోటి నాకు సంబంధం, స్నేహం లేదు. ఐతే Robby వీరి స్నేహితుడు మెత్తం క్రైస్తవసంఘున్నిగురించి, నేను పాస్టరుగా ఉన్న చర్చని గురించి ఆలోచించినపుడు నేనెన్నడు వెళ్లిన స్థలాలకు వారు వెళ్తున్నారు. ఇలాంటి ప్రాంతాలకు వీరు సువార్తతోటివెళ్ళుతూ, సువార్తను ఇతరులకు ప్రకటిస్తునపుడు, ఇలాంటి పరిచర్యలో సువార్త విస్తరించకుండా ఎవ్వరు ఆపలేరు.

**ఆంకర్ బర్గ్:...**చివరిగా ఒక మాట. ఈ ప్రోగ్రాంను చూస్తూ,ఈ చర్చను వింటున్న ప్రజలు ఏసంగతుల్ని నేర్చుకోవాలని మీరు ఆశిస్తున్నారు? వారిని ఎలా ప్రోత్సహిస్తారు?

**ప్లాట్:...**మెదటిగా వారు క్రీస్తును ఎరుగనట్లయితే క్రీస్తును నమ్మాలని ప్రోత్సహిస్తున్నాను. Robby చెప్పినట్లుగా క్రీస్తు వారికి అవసరమని తెలుసుకోవాలి,ఆయన జీవితం, మరణం, పునరుత్థానం మానవ చరిత్ర మెత్తంలోనే ఎంతో ప్రత్యేకమైనవి. ఆయన మిమ్ముని దేవునితో కలుపుతాడు. అలా కలుపబడిన

తర్వాత ఈ సువార్తను మన సొంతానికి ఉంచుకోకూడదు. సువార్తలో క్రీస్తు మహిమను ప్రజలకు ప్రకటించే పరిశుద్ధాత్మని శక్తి ఉన్నది.

**ఆంకర్ బర్గ్:...**సరే, Robby Gallaty ని ప్రభావితం చేసినమాట గుర్తున్నదా?ఆమాటను వినండి. ఎవరి వద్దకో వెళ్తున్న సువార్త మీ వద్దకు వచ్చింది. మీ రక్షణ అంతం కాదని, అదొక ప్రారంభంగా ఉండాలని దేవుడు సంకల్పించాడు. సువార్తను ఇతరులకు తీసుకువెళ్ళే వాహిక లాగా మిమ్మల్ని మార్చాలని దేవుడు మిమ్మల్ని రక్షించాడు. మీరు రక్షణ పొందినట్లయితే, ఈ రోజు ప్రశ్నిస్తున్నాను. సువార్త మీతోటి ఆగిపోయిందా? యేసు క్రీస్తును గురించి మీరు నిరంతరం ఇతరులకు చెపుతున్నారా?

ఒక వేళ దేవుడిప్పుడు మీతో మాట్లాడుతున్నాడేమో. మీరు ఆయనకు లోబడి ఆయనకు ఇష్టంవచ్చినట్లు వాడబడేందుకు సిద్ధంగా ఉన్నారేమో. క్రైస్తవులమైన మనం ఎలాంటి ఉద్యోగాలు చేస్తున్నా ఆయన్ను గురించి ఇతరులకు చెప్పాలని దేవుడు ఆజ్ఞాపించాడు.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా**, TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**